ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం, జులై 21, 2026

## "బోనాల ముందు బస్తీల్లో ఎమ్మెల్యే కాలేరు ఎంట్రీ..

### 'పనులు ఫాస్ట్ చేయాలని అధికారులకు క్లాస్!"

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21:బోనాల పండుగ దగ్గర పడుతుండటంతో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ న్యూ పటేల్ నగర్, చెన్నారెడ్డి నగర్ బస్తీల్లో పర్యటించారు. స్థానికులతో కలిసి డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను పరిశీలించి అధికారులను అక్కడికక్కడే పిలిపించి పెండింగ్ పనులపై ఆరా తీశారు.

"బోనాల లోపు పనులు కంప్లీట్ చేయాలి భాయ్... క్వాలిటీతో స్పీడ్‌గా పూర్తి చేయాలె!" అంటూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, జలమండలి డీజీఎం కృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు దుర్గ, రమేష్, సిబ్బంది రాజేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఢిల్లీలో హైటెన్షన్.. ప్రధాని ఇంటి ముందు రాహుల్, ప్రియాంక ధర్నా 2



ఢిల్లీలో హింసాత్మక నిరసనలు.. 5 ఎఫ్ఐఆర్‌ల నమోదు 2



విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం: ప్రధాని మోదీ 2



లైక్స్ కోసం బిజీ రోడ్డుపై బైక్ స్టంట్లు... సీన్ కట్ చేస్తే! 3

# వచ్చే ఏడు... అంబర్‌పేటోళ్లకు
# సొంతింట్లోనే బోనాల పండగ..

- ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యే కాలేరు మార్క్ బొమ్మ.. !
- ఫస్ట్ ఫేజ్‌లా 480 ఇండ్లు.. సీపీఎల్ సెంటర్ల జాగ రెడీ
- 10 అంతస్తుల్లో సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు!
- ఇంటి కాస్ట్ 11 లక్షలైతే.. సర్కార్ ఇచ్చేది 5 లక్షల సబ్సిడీ!
- లబ్ధిదారుని వాటా రూ.6లక్షలు..
- కేవలం 100 రూపాయల అప్లికేషన్, 10వేలతో లక్కీ ఛాన్స్!
- వచ్చే నెల 10న లాస్ట్ డేట్..
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్పెషల్ రిజర్వేషన్లు, నిరుపేదలు మిస్ కావద్దు!




ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21: అంబర్‌పేట నియోజకవర్గంలో సొంతిల్లు లేక పరేషాన్ అవుతున్న నిరుపేదలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గ్యారంటీతో కూడిన మస్త్ ఖబర్ చెప్పిండు. వచ్చే ఏడాది బోనాల పండుగ వచ్చేసరికి లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు చేయించి, ఆ కొత్త ఇండ్ల నుంచే ధూందాంగా దగ్గరుండి బోనాలు తీపిస్తమని మాట ఇచ్చిండు.. ఇయ్యాల మంగళవారం రోజు గోల్నాక క్యాంపు ఆఫీస్‌లో విలేకరుల సమావేశం పెట్టి ఈ స్కీం వివరాలన్నీ పూసగుచ్చినట్టు విడమరిచి చెప్పిండు.

### సిపిఎల్ సెంటర్‌లో 10 అంతస్తుల బిల్డింగ్!

'క్యూర్' పరిధిలో అల్పాదాయ వర్గాల కోసం రాష్ట్ర సర్కార్ పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన ఈ గృహనిర్మాణ పథకంలో మన అంబర్‌పేట్ నియోజకవర్గానికి మొదటి విడత కింద ఏకంగా 480 ఇండ్లు మంజూరైనయి. దీనికోసం అంబర్ పేట సెంటర్ సెంటర్ లో లొకేషన్ సెట్ చేసిండు. మొత్తం 528 చదరపు ఫీట్ల విస్తీర్ణంలో, 10 అంతస్తుల భారీ అపార్ట్‌మెంట్ మోడల్‌లో ఈ సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లను నిర్మించబోతున్నారు. పైగా ఈ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు పక్కాగా రిజర్వేషన్లు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

### సబ్సిడీ లెక్కలు.. రూపాయి రూపాయి వివరాలు..!

ఈ ఇండ్ల ఫైనాన్షియల్ లెక్కలను కూడా ఎమ్మెల్యే కాలేరు క్లియర్‌గా వివరించిండు..ఒక్కో ఇంటి టోటల్ కాస్ట్ రూ. 11 లక్షలు, సర్కార్ సబ్సిడీ రూ. 5 లక్షలు, లబ్ధిదారుని వాటా రూ. 6 లక్షలు, దరఖాస్తు ఫీజు: రూ. 100 మాత్రమే, డిపాజిట్ అమౌంట్ రూ. 10వేలు.. ఓ వేల ఇళ్లు రాకపోతె వెంటనే వాపస్ చేస్తరు..



మీడియాకు వివరాలు చెపుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

### లాస్ట్ డేట్ ఎప్పుడు? అప్లై ఎలా చేయాలి?

ఈ స్కీమ్ కింద అప్లై చేసేందుకు వచ్చే నెల 10వ తారీఖు వరకు టైం ఇచ్చినట్లు తెలిపిన్రు. ఇండ్లు లేని పేద ప్రజలందరూ ఈ బంపర్ ఆఫర్‌ను అస్సలు వదులుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరిన్రు. అంబర్‌పేట నియోజకవర్గానికి తొలి విడతలోనే 480 ఇండ్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి పట్ల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేకంగా థ్యాంక్స్ చెప్పిండు...



## క్యాబ్‌లు, బైక్‌లు రేపు బంద్...

### తిరిగితే గనక పడ్తది డెంట్!

ఇయ్యాల్టి న్యూస్. అంబర్ పేట, జూలై 21: హైదరాబాద్‌లో ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు రేపు (బుధవారం) సమ్మెకు సై అన్నారు. కార్మిక హక్కులు, సెక్యూరిటీ కావాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. మాట వినకపోతే ఆగస్టు 8 నుంచి నిరవధిక సమ్మెతో రోడ్లు బంద్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు సపోర్ట్‌గా స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, జెప్టో డెలివరీ బాయ్స్ కూడా జాయిన్ అయ్యే చాన్స్ ఉంది.. మరి జాగ్రత్త భాయ్!



## యాక్టివా ఢీ... పాపం..


### కార్పెంటర్ ఖతమ్ అయిపోయేంత పనైంది!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21: రోడ్డు పక్కన ఆపిపెట్టిన ఖాళీ ఆటోను వెనక నుండి ఓ యాక్టివా వచ్చి గట్టిగ ఢీకొట్టింది. ఈ లొల్లిలో పాపం కార్పెంటర్ బాయ్‌కి సీరియస్ గాయాలయ్యాయి. అంబర్‌పేట్ అలీకేఫ్ డంపింగ్ యార్డ్ దగ్గర సోమవారం రాత్రి ఈ యాక్సిడెంట్ జరిగింది. రామంతాపూర్ నుంచి వస్తున్న వర్కాల రఘునాథ్ (39) తన యాక్టివా మీద స్పీడ్‌గా వచ్చి గాడిని ఆటోకు గుద్దేసరికి తలకు గట్టి దెబ్బ తాకింది. జనాలు చూసి వెంటనే 108 పిల్చి ఉస్మానియా దవాఖానకు తరలించారు. బాయ్ పెళ్లామ్ నవనీత కంప్లైంట్ ఇవ్వడంతో అంబర్‌పేట్ పోలీసులు సీన్ లోకి దిగి కేసు బుక్ చేసుకున్నరు.

## బల్కంపేట ఎల్లమ్మ పెండ్లి..

# చూస్తే దిల్ ఖుష్ అయ్యేంత ఘనం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21: మన హైదరాబాద్ బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కళ్యాణ మహోత్సవం ఇయ్యాల మస్తు వైభవంగా షురూ అయింది. ఆషాఢ మాసం పండగ కావడంతో మనోళ్లే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా జనాలు లక్షల్లో తరలివచ్చారు. పొద్దున్నే 3 గంటల నుంచే అమ్మవారికి అభిషేకాలు, పూజలు, అల్టిమేట్ అలంకరణలు చేసి.. 5 గంటలకే భక్తులను లోపలికి వదిలారు. ఉదయం 10 గంటలకు వేడుక స్టార్ట్ అయి, కరెక్ట్‌గా 11.59 ముహూర్తానికి అమ్మవారి దివ్య కళ్యాణాన్ని కండ్ల పండుగగా జరిపేశారు.





## హిమాయత్‌నగర్‌లో కాంగ్రెస్ హంగామా...

### ఓటర్ల ఫారాలు ఫటాఫట్ జమా!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21: హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చెప్పడంతో బూత్ నంబర్ 42 ల కాంగ్రెస్ లీడర్లు మస్తు హెల్ప్ సెంటర్ పెట్టారు. ఓటర్లు తెచ్చిన ఎమునరేషన్ ఫార్మ్లు చకాచకా నింపి, అక్కడే ఉన్న బీఎల్వోల కి ఇచ్చేసి పావతీ చేతిలో పెట్టేశారు. సీనియర్ నాయకులు రామన్ గౌడ్, జాకీ, జైస్వాల్, రాజేందర్ గౌడ్, శేఖర్ లీడ్ తీసుకుని ఒక్క రోజే 100 ఫార్మ్లు జమ చేయించి గట్టిగా పనేశారు!

## ఆర్పీఐలో ఖతమ్ కహానీ...

# నయా టీమ్‌తో కొత్త బోణీ!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21: టూరిజం ప్లాజాలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ-అథ్వాలే)ఆర్పీఐ లీడర్లు కిర్రాక్ బైఠక్ పెట్టి కొత్త ఇన్‌చార్జులను గిర్రా తిప్పి సెట్ చేసిన్రు. పాత ప్రెసిడెంట్ దందా ఇక చెల్లదని, ఆయన లొల్లికి పోవద్దని నేషనల్ లీడర్లు గట్టిగా సెట్ చేసి పడేశారు. మన రాందాస్ అథ్వాలే సార్ దయా పక్షంతోటే గీ నిర్ణయాలన్నీ నడుస్తున్నాయని, ఇక నుంచి అందరం కల్సి తెలంగాణల పార్టీని గట్టిగా దులపాలని ప్లాన్ వేశారు.గీ మీటింగ్ ల జాతీయ ఉపాధ్యక్షులు భైగల్ల నాగేశ్వరావు, జాతీయ కార్యదర్శి కొంపల్లి ప్రభుదాస్ పార్టీ లీడర్లు పేరం శివ నాగేశ్వరరావు, రత్న ప్రసాద్, రోజా రాణి, శ్రావణ్ కుమార్, శివరాజ్, సచిన్ గౌడ్, సంజీవరావు, జాడి చొక్కారావు ఉన్నరు.






## కేటీఆర్ ఫైరింగ్...


### కాంగ్రెస్ సర్కార్‌కి పడ్డది రోలింగ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21: మంచిర్యాల లక్సెట్టిపేట రైతు సదస్సులో కేటీఆర్ కాంగ్రెసోళ్లపై గట్టిగా గర్జించిండు. ఢిల్లీల పట్టిన గతే తెలంగాణల కాంగ్రెస్‌కి పడ్తది, యువతను మోసం చేస్తే నెక్స్ట్ టైమ్ ఒక్కడు కూడా బయట తిరగలేడు" అని హెచ్చరించిండు.

గీ కరువు ప్రకృతి తెచ్చింది కాదు, కాంగ్రెసోళ్లు సృష్టించిన కరువే అని.. రైతులు, యువత తిరగబడి గీ ప్రభుత్వాన్ని తరిమికొడితేనే మళ్లీ కేసీఆర్ రైతు రాజ్యం వస్తుందని కేటీఆర్ మాస్ డైలాగులు పేల్చిండు.

## ఒక్క ఎస్ఎంఎస్ పంపు...
## నీ ఓటు సీన్ ఏందో తెంపు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21: రాష్ట్రంలో ఓటర్ లిస్ట్ కహానీ ఫాస్ట్‌గా నడుస్తోంది. మీ పేరు నమోదైందో లేదో అని





టెన్షన్ పడాల్సిన సీన్ లేదు. స్మార్ట్‌ఫోన్, నెట్ లేకుండానే ఒక్క నార్మల్ మెసేజ్‌తో కథ తేల్చుకోవచ్చు..మీ ఫోన్ మెసేజ్ బాక్స్ తెరిచి ECI <□dÍdt> EPIC నంబర్ అని టైప్ చేసి 1950 కి గామీ కొడితే, ఈసీ నుంచి వెంటనే రిప్లై మెసేజ్ వచ్చేస్తది. మెసేజ్ వస్తే ఓటు పక్కా ఉన్నట్లే.. రాకపోతే లొల్లి లేకుండా వెంటనే మీ ఏరియా బీఎల్వో భాయ్‌ని కలిసి సీన్ క్లియర్ చేసుకోవాలె....

# ఎల్‌నీనో వర్షాల ఖేల్...


### ఫుల్ ప్లాన్‌తో పొంగులేటి రెడీగా సేల్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21: ఈసారి ఎల్‌నీనో దెబ్బకి వానలు తక్కువ పడి కరువు వచ్చేలా ఉందని, దాన్ని గట్టిగా ఫేస్ చేసేందుకు గవర్నమెంట్ స్పెషల్ స్కీమ్ సిద్ధం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి కిర్రాక్ రివ్యూ మీటింగ్ పెట్టారు. నీళ్ల కొరత రాకుండా ఉండేందుకు ఆఫీసర్లతో కలసి ఫుల్ కంటింజెన్సీ ప్లాన్ సెట్ చేశారు!



## నీట్ లీకేజీ రచ్చ... మోడీ, అమిత్ షా దిగిపోవాలె అంటూ!

ఇయ్యాల్టి న్యూస్. వెబ్ డెస్క్, జూలై 21: ఢిల్లీల నీట్ పేపర్ లీకేజీ పంచాయితీపై మన సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో గట్టిగా సౌండ్ చేశారు. ప్రధాని మోడీ, అమిత్ షా వెంటనే తమ సీట్లు ఖాళీ చేసి రాజీనామా కొట్టాలని డిమాండ్ చేశారు. 'మన రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంక గాంధీలు రోడ్డెక్కి యంగ్ భాయ్‌లకి అండగా నిలబడ్డారని, ఎంత పెద్ద లొల్లి వచ్చినా కాంగ్రెస్ హస్తం యువతకు ఎప్పుడూ తోడుగా ఉంటుందని' గట్టిగా పోస్ట్ పడేశారు..



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# రెండోరోజూ నష్టాలు.. 238 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు నష్టాలతో ముగిశాయి. ఐటీ, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడం, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడం మార్కెట్‌పై ప్రభావం చూపింది.

దీంతో సెన్సెక్స్ 238.41 పాయింట్లు కోల్పోయి 77,470.11 వద్ద ముగియగా, నిఫ్టీ 50.80 పాయింట్లు తగ్గి 24,187.70 వద్ద స్థిరపడింది. మరోవైపు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు మాత్రం లాభాల్లో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ సూచీలు ఎక్కువగా నష్టపోగా, కెమికల్స్, సిమెంట్ రంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. నిఫ్టీ-50 సూచీలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐషర్ మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు లాభపడ్డాయి.







## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

## ట్రైనీ ఐపీఎస్ కేసు: ఒకరిపైనే చర్యలా..?

### మాజీ సీబీఐ డైరెక్టర్ సంచలన వ్యాఖ్యలు!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై నమోదైన కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో మాజీ సీబీఐ డైరెక్టర్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం.నాగేశ్వరరావు స్పందించారు. ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఉదయ్ కృష్ణారెడ్డికి న్యాయం జరిగేలా నిష్పాక్షిక దర్యాప్తు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రేమ సంబంధం విఫలమైతే దానిని వెంటనే క్రిమినల్ కేసుగా పరిగణించకూడదని నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. కేసులోని వాస్తవాలను సాక్ష్యాధారాల ఆధారంగా పరిశీలించి, ఎలాంటి పక్షపాతం లేకుండా దర్యాప్తు జరగాలని సూచించారు. అలాగే ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే ఉదయ్ కృష్ణారెడ్డిని సస్పెండ్ చేయడంపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

పరస్పర అంగీకారంతో సంబంధం ఉన్నట్లు తేలితే, క్రమశిక్షణా చర్యలు ఇద్దరిపైనా ఒకే విధంగా ఉండాలని పేర్కొన్నారు. ఒకరిపై మాత్రమే చర్యలు తీసుకోవడం సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర హోంశాఖ ఉదయ్ కృష్ణారెడ్డి సస్పెన్షన్ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఆయన కోరారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఉదయ్‌కు శిక్షణ కొనసాగించే అవకాశం కల్పించాలని సూచించారు.



## ఢిల్లీలో హైటెన్షన్..

### ప్రధాని ఇంటి ముందు రాహుల్, ప్రియాంక ధర్నా


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** నీట్ పేపర్ లీక్ వ్యవహారం, విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మంగళవారం ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్, దీపేందర్ హుడా, డీకే శివకుమార్, రాజా వారింగ్‌తో పాటు పలువురు నేతలు పాదయాత్రగా ప్రధాని నివాసం లోక్ కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. దీంతో అక్కడ భారీగా పోలీసులను మోహరించి వారిని అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ నేతలు అక్కడే ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతమంది కాంగ్రెస్ ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండానే ర్యాలీ చేపట్టారని పోలీసులు చెబుతుండగా, ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ ధర్నాలో నేతలు ప్లాస్టిక్ ట్యాగ్‌లతో చేతులను కట్టేసుకొని నిరసన వ్యక్తం చేశారు.

## దేశాన్ని కమ్ముకున్న మేఘాలు.. భారీ వర్షాలకు హెచ్చరిక..

### ఇస్రో చిత్రాలు విడుదల

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** దేశ వ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించాయి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కు చెందిన పలు ఉపగ్రహాలు తాజాగా విడుదల చేసిన చిత్రాల్లో దేశంలో సుమారు 70 శాతం ప్రాంతం మేఘావృతమైందని వెల్లడించాయి. అయితే ఇది కేవలం మేఘాలు ఎక్కువగా ఉండటమే కాకుండా.. వాటి ఎత్తు, తీవ్రత కూడా పెరిగినట్లు ఉపగ్రహ డేటా వెల్లడించింది. దీంతో రానున్న రోజుల్లో పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

జూలై 21న ఉదయం 10.45 గంటల నుంచి 11.27 గంటల మధ్య ఇస్రో ఉపగ్రహాలు సేకరించిన డేటాను ఢిల్లీలోని భారత వాతావరణ శాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో బంగాళాఖాతం, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో విలువలు మైనస్ 60 నుంచి మైనస్ 80 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి. ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవడం అంటే



మేఘాలు భూమికి 12 నుంచి 16 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించాయని.. తీవ్రమైన ఉరుములు, మెరుపులు, భారీ వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని శాస్త్రవేత్తలు తెలిపారు.



## పర్వతం కింద అణు పదార్థం..

### ఇరాన్‌పై ఇజ్రాయిల్ సంచలన రిపోర్ట్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** ఇరాన్ అణు కార్యక్రమాల గురించి ఇజ్రాయిల్ సంచలన విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. నటాంజ్ సమీపంలోని పికాక్స్ పర్వతం(మౌంట్ కోలాంగ్) వద్ద ఉన్న లోతైన సొరంగాల్లో యురేనియాన్ని ఎన్‌రిచ్ చేసే వేలాది సెంట్రిఫ్యూజ్‌లను తరలించినట్లు ఇజ్రాయిల్ నిఘా సంస్థలు భావిస్తున్నాయి. జూన్ 2025 యుద్ధంలో ఇరాన్ మూడు అణు కేంద్రాలు దెబ్బతిన్న తర్వాత వీటిని తరలించినట్లు తెలుస్తోంది. పర్వతం కింద వందల అడుగుల లోతులో నిర్మించిన ఈ కేంద్రాన్ని వైమానిక దాడుల్ని తట్టుకునేలా రూపొందించారని నివేదిక చెప్పింది.



## పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న హరీశ్ రావు: మంత్రి ఉత్తమ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా - సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు.




## వాంగ్‌చుక్‌కు హైకోర్టులో ఊరట

### - మెదాంతా ఆస్పత్రికి తరలించేందుకు అనుమతి

### - అభ్యంతరం లేదన్న కేంద్రం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** పరీక్షల నిర్వహణలో అవకతవకలకు వ్యతిరేకంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి నుంచి గురుగ్రామ్‌లోని మెదాంతా ఆస్పత్రికి తరలించేందుకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. నచ్చిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేందుకు అనుమతించకుండా సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి ఆంగ్మో దాఖలు అప్పీల్‌ను దాఖలు చేసింది. మంగళవారం దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం తక్షణమే మెదాంతాకు తరలించాలని ఆదేశించింది. మరోవైపు వాంగ్‌చుక్ మెదాంతాకు తరలించేందుకు తమకు అభ్యంతరం లేదని కేంద్రం తెలిపింది.



## నౌకపై దాడిలో నలుగురు భారతీయులు మృతి

### - రష్యా దౌత్యవేత్తకు సమన్లు జారీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** ఉక్రెయిన్ తీరంలో వాణిజ్య నౌకపై దాడిలో నలుగురు భారతీయుల మృతి- తీవ్రంగా ఖండించిన భారత్?- వాణిజ్య నౌకలపై దాడులు అంగీకారయోగ్యం కాదని రష్యాకు స్పష్టం ఉక్రెయిన్ తీర ప్రాంతంలో వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో నలుగురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై వివరణ కోరుతూ రష్యా చార్జ్ డి అఫైర్స్ వ్లాదిమిర్ లడనోవ్‌ను మంగళవారం విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. వాణిజ్య నౌకపై జరిగిన ఈ దాడి పూర్తిగా అంగీకారయోగ్యం కాదని భారత అధికారులు రష్యా దౌత్యాధికారికి స్పష్టం చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ దాడిపై భారత్ తన తీవ్ర ఆందోళనతో పాటు స్పష్టమైన ఖండనను వ్యక్తం చేసినట్లు ఎంఈఏ వెల్లడించింది. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం అంతర్జాతీయ సముద్ర వాణిజ్య భద్రత, స్థిరత్వానికి తీవ్ర ముప్పుగా మారుతుందని రష్యా దౌత్యాధికారికి స్పష్టం చేసింది.



## రెబల్ నేతలకు పార్టీలో 'నో ఎంట్రీ'

### మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ తిరుగుబాటు (రెబల్) నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె తేల్చిచెప్పారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన పార్టీ వార్షిక 'అమరవీరుల దినోత్సవ' సభలో ఆమె ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీని ఓడించేందుకు 'ఇండియా' కూటమిలోని పార్టీలన్నీ ఏకం కావాలని మమత కోరారు. తనకు ఎలాంటి అహంకారం లేదని, విభేదాలను పక్కనపెట్టి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

అలాగే, నీట్ పేపర్ లీక్‌పై జరుగుతున్న సీజేపీ ఆందోళనకారులకు తమ పూర్తి మద్దతు ఉంటుం దని స్పష్టం చేశారు. అవసరమైతే తాను కూడా ఆందోళనలో పాల్గొంటానన్నారు. సభా వేదికను బీజేపీ గూండాలు ధ్వంసం చేశారని, కరెంట్, మైకులు కట్ చేసి బాధిత కుటుంబాలను సభకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మమత సోమవారం రాత్రి వేదిక వద్దే బస చేశారు. అయితే బీజేపీ ఈ ఆరోపణలను ఖండించింది.

## ఢిల్లీలో హింసాత్మక నిరసనలు.. 5 ఎఫ్ఐఆర్‌ల నమోదు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** నీట్-యూజీ పరీక్షల నిర్వహణలో అవకతవకల అంశం దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ మద్దతుదారులు, విద్యార్థులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. ఈ



ఘర్షణలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు నేడు ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. నిన్న జరిగిన ఈ ఆందోళనల్లో 118 మందికి పైగా పోలీసు సిబ్బంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ సీజేపీ కార్యకర్తలు, వేలాది మంది విద్యార్థులు సోమవారం జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో నిరసనకారులు బారికేడ్లను ఛేదించుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## బ్రిటన్ కేబినెట్‌లో భారతీయుడు

### - తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** బ్రిటన్ కొత్త ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ పదవీ బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల్లోనే తన కొత్త కేబినెట్‌ను ప్రకటించారు. కింగ్ చార్ల్స్ ఆహ్వానం మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బర్న్‌హామ్, మాజీ ప్రధాని కీర్ స్టార్‌మర్ ప్రభుత్వంలో ఉన్న పలువురు కీలక మంత్రులను తప్పిస్తూ కొత్త బృందాన్ని ఖరారు చేశారు. అందులో భారత్? సంతతికి చెందిన వ్యక్తికి కీలక బాధ్యతలు అప్పగించారు. కేబినెట్ హోదాతో కూడిన కృత్రిమ మేధ మంత్రిగా కనిష్క న్షరాయణ్‌కు పదోన్నతి కల్పించారు. స్టార్మర్ ప్రభుత్వంలో జూనియర్ ఏఐ మంత్రిగా పనిచేశారు. ఆన్‌లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాన్ని పర్యవేక్షించేవారు. ఇప్పుడు పూర్తి స్థాయి కేబినెట్ ఏఐ మంత్రిగా హోదా లభించింది. విధానాల రూపకల్పనలో ఏఐకి మరింత కీలకపాత్ర ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. ఆయన ఏఐ శాఖతో పాటు కేబినెట్ కార్యాలయం, వ్యాపారం, ఆవిష్కరణలు, విజ్ఞానం, వాణిజ్య శాఖల పరిధిలో బాధ్యతలు నిర్వర్తించనున్నారు.





## విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం: ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** నీట్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ లీక్ కారకులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నామని, నిందితులను జైల్లో పెట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు నష్టం కలగకుండా రీనీట్ నిర్వహించామని తెలిపారు. ఈరోజు(మంగళవారం) ఢిల్లీలో ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడారు. నీట్ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు..

ఈ సమావేశం అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో ప్రధాని మోదీతో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ అంశం వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపించినట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నీట్ పున:పరీక్ష నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చామని, ఈ ఫలితాలను కూడా ఆలస్యం లేకుండా ప్రకటించినట్లు పేర్కొన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL


https://epaper.eyyaltynews.in/

జనరల్ న్యూస్ ● చూసి ముర్వాలే మంగళవారం, జులై 21, 2026




# పోలీస్ స్టేషన్‌లోనే వైఫ్‌పై నైఫ్‌తో అటాక్... భర్త సీన్ కట్ చేస్తే కటకటాల పాలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 21:** ఫ్యామిలీ లొల్లులతో ఏడాదికెల్లి పుట్టింట్లోనే ఉంటున్న భార్యపై కోపంతో ఓ భర్త ఉన్మాదిలా మారాడు. స్కెచ్ వేసి మరీ ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే కత్తితో దాడికి తెగబడ్డాడు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలానికి చెందిన భూక్య రాంబాబు, ఆయన భార్య రజిని మధ్య రెండేండ్ల నుంచి పంచాయితీ నడుస్తోంది.డ్వాక్రా అప్పు కట్టాలని మెంబర్లు అనడంతో రజిని బ్యాంక్‌కి వచ్చింది. ఈ విషయం తెలిసి రాంబాబు అక్కడికి వచ్చి రచ్చ చేశాడు. అంతలోనే, కూతురు ఇచ్చిన కంప్లైంట్ మీద విచారణ కోసం పోలీసులు రజినిని పిఎస్‌కి తీసుకెళ్లారు. రాంబాబు సైతం ఎంబడే అక్కడ వాలిపోయి, తోడు తెచ్చుకున్న కత్తితో ఆమె భుజంపై, చేతిపై విచక్షణ రహితంగా పొడిచేశాడు. ఆమె కేకలు వేయడంతో వెంటనే స్పందించిన పోలీసులు, జనాలు ఖమ్మం సర్కార్ దావఖానకు వచ్చారు. పోలీస్ స్టేషన్‌లోనే ఈ ఘోరం జరగడంతో ఒక్కసారిగా అంతా షాక్ అయ్యారు. ఎస్‌ఐ కేసు బుక్ చేసి, భర్త రాంబాబును అట్నుంచి అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి నెట్టారు.







## క్యూట్ అందాలతో ..మనసు దోచేస్తున్న అనుష్క శర్మ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 21:** సొగసైన అందాలతో రచ్చ చేస్తుంది విరాట్ కోహ్లీ సతిమణి అనుష్క శర్మ. 'నరబ్ నే బనా ది జోడి' చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిందీ ఈ భామ. తన నటన, అందంతో ప్రేక్షకుల మనసుదోచేసింది. దేశంలో అత్యదిక పారితోషికం తీసుకునే నటిమణులలో ఒకరు. ప్రస్తుతం పలు సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తోంది. వరుస ఆఫర్స్‌తో దూసుకెళ్తోంది.

## నలుపు చీరలో.. నాజూకు అందాలతో శ్రీలీల..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 21:** హీరోయిన్ శ్రీలీల తాజాగా బ్లాక్ శారీలో అందాలతో అలరిస్తున్న ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది.






## బికినీ అందాలు చూపించిన రాయ్ లక్ష్మి..

### బీచ్‌లో రత్తాలు మంటలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 21:** రత్తాలు రత్తాలు అంటూ రాయ్ లక్ష్మిని బికినీ అందాలు చూపిస్తూ సోషల్ మీడియాలో హల్ చెల్ చేస్తోంది. తెగిస్తే దాన్ని వర్ణించడం కష్టమే.



# చరణ్‌కు జోడీగా రష్మిక.!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 21:**


రామ్‌చరణ్, సుకుమార్ కాంబోలో వస్తున్న కొత్త సినిమా =జ17పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ బజ్ నెలకొంది. స్క్రిప్ట్ ఫైనల్ స్టేజ్‌లో ఉందని, త్వరలో షూటింగ్ స్టార్ట్ అయ్యే అవకాశముందని టాక్. అయితే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే అంశంపై మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో, ఇండస్ట్రీ వర్గాల్లో రష్మిక మందన్నా పేరు బలంగా వినిపిస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రష్మిక నటించిన పుష్ప సినిమా..ఆమెకు ఓ రేంజ్ క్రేజ్ తెచ్చిపెట్టింది. రష్మికకు ఆల్రెడీ నేషనల్ ఎక్స్‌పోజర్ ఉండటం..ఆమె యాక్టింగ్ స్కిల్స్ కూడా స్క్రిప్ట్‌కు సెట్ అవుతాయనే అంచనాతో..చరణ్‌కు జోడిగా రష్మికను ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు.

సుకుమార్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు మంచి ప్రయారిటీ ఉంటుంది. రంగస్థలంలో సమంత పాత్ర ఎంత స్ట్రాంగ్‌గా ఉండిందో, అలాగే ఈ సినిమాలో కూడా హీరోయిన్ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉంటుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక అయితే ఆ రోల్‌కు పర్ఫెక్ట్ ఫిట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారట.

# అమితాబ్ బచ్చన్‌కి ఆపరేషన్..

### ఆందోళనలో అభిమానులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 21:** బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ కి తాజాగా ఓ శస్త్ర చికిత్స జరిగింది. రెగ్యులర్ గా తన బ్లాగ్ లో తన రోజువారీ లైఫ్ లో జరిగే పలు సంఘటనలను పోస్ట్ చేస్తూ ఉంటారు అమితాబ్. ఈ క్రమంలో అమితాబ్.. శస్త్ర చికిత్స.. ఐసీయూలో నిపుణులైన వైద్యులు.. వైద్య సిబ్బంది సంరక్షణ.. ఆ తర్వాత డిశ్చార్జ్.. ఇంటికి చేరుకోవడం.. అంటూ ఇండైరెక్ట్



గా తన ఆపరేషన్ గురించి రాసుకొచ్చారు.బాలీవుడ్ సమాచారం ప్రకారం అమితాబ్ కి ఇటీవల ముంబైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స జరిగిందని తెలుస్తుంది. అయితే అది దేనికి సంబంధించింది అనేది మాత్రం వెల్లడించలేదు. దాని గురించి వివరాలు తెలియాల్సి ఉంది.అలాగే అమితాబ్ ఇంటికి వచ్చాక తన బ్లాగ్ లో.. డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన తర్వాత ఎదురయ్యే సవాళ్లు చాలా కష్టమైనవి. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాలి. మీరు ఒక గొప్ప విజేతగా నిలిచినా ఏదో ఒకరోజు ఓటమి మిమ్మల్ని పలకరిస్తుంది. ఇది జీవితంలో అత్యంత కష్టమైన సమయం. కొందరు ధైర్యంగా ఎదుర్కొంటారు, కొందరు లొంగిపోతారు. అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి అని రాశారు.



## మత్తెక్కించే చూపులతో.. అవనీత్ కౌర్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 21:**

హాట్ అందాలతో షోతో యూత్ తన వైపు తిప్పేసుకుంటుంది బాలీవుడ్ భామ అవనీత్ కౌర్. వయ్యారాలు ఒలకబోస్తూ పోరగాళ్లను చిత్తు చేస్తుంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీ.. వరుస సినిమా ఆఫర్స్‌తో దూసుకెళ్తోంది. తన అందచందాలతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది.

## పైసా మందులు లేకుండా ఒక్కసారిగా నలుగురు బిడ్డలు..

### ఫ్యామిలీ స్కోర్ దాటిపోయింది భయ్యా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 21:** నలుగురు పిల్లలున్న జంటకి ఎలాంటి ట్రీట్మెంట్ లేకుండా ఒకేసారి నలుగురు ఆడపిల్లలు పుట్టార్రా బాయ్.. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో జరిగిన ఈ రేర్ సీన్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. 1.5 కోట్లలో ఒక్కసారి జరిగే ఈ మోనోజైగోటిక్ క్వాడ్రాప్లెట్స్ డెలివరీని డాక్టర్లు కిర్రాక్ సక్సెస్ చేశారు. ఒక్కసారిగా ఫ్యామిలీ సైజ్ 10 కి చేరడంతో, పెద్ద వ్యాన్ కొనుక్కోడానికి ఓ ఆన్‌లైన్ సైట్‌లో డొనేషన్లు అడిగితే.. జనాలు పైసల వర్షం కురిపిస్తున్నారు!





## లైక్స్ కోసం బిజీ రోడ్డుపై బైక్ స్టంట్లు... సీన్ కట్ చేస్తే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 21:** సోషల్ మీడియాలో వ్యూస్, లైక్స్ కోసం కొందరు పోరగాళ్లు రోడ్లపై ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. తాజాగా వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఇద్దరు యంగ్‌స్టర్స్ బిజీ రోడ్డు మీద బైక్‌ను పాముల మెలికలు తిప్పుతూ ఓవరాక్షన్ చేశారు. కొద్దిసేపు స్టంట్లు బాగానే నడిచినా, ఒక్కసారిగా కంట్రోల్ తప్పి దభాలున రోడ్డుపై పడిపోయారు. దెబ్బలకు అటే గిలగిలా కొట్టుకున్నారు. ఈ పంచాయితీ ఎక్కడ జరిగిందో తెలీదు కానీ, "లైక్స్ కోసం ప్రాణాలు తీసుకోకుర్రిరా" అని నెటిజన్లు, ట్రాఫిక్ పోలీసులు గట్టిగానే క్లాస్ పీకుతున్నారు.

## "పని నాలుగు గంటలే... నాకు సగం జీతం చాలు!":

### యూపీలో ఐఏఎస్ ఆఫీసర్ కిర్రాక్ లెటర్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 21:** యూపీలా ఒక ఐఏఎస్ ఆఫీసర్ రాసిన లెటర్ ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. జలౌన్ ఎస్డీఎంగా పనిచేస్తున్న 2023 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ రింకూ సింగ్ రాహీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక వినూత్నమైన ఉత్తరం రాశారు.తనకు రోజుకి కేవలం 4 గంటలే పని ఉంటోందని, ఆ మిగిలిన సమయం ఊరికే కూర్చోవడం ఎందుకని, అందుకే తనకు వచ్చే జీతంలో సగం మాత్రమే లేఖలో ఉందని. "నాకు ఈ రాష్ట్రంలో పనిచేసే అర్హత



లేదనుకుంటే వెంటనే ట్రాన్స్‌ఫర్ కొట్టండి, ఒకవేళ ఉంటే మిగతా ఆఫీసర్ల లాగే పూర్తిస్థాయి పని అప్పజెప్పండి" అని తెగేసి చెప్పారు.తన పరిధిలో జరిగిన అక్రమ మైనింగ్, భూకబ్జాలపై ఎవరి మాట వినకుండా స్ట్రిక్ట్‌గా యాక్షన్ తీసుకోవడం వల్లే, అధికారులు తక్కువ బాధ్యతలు ఇచ్చి పక్కన పెట్టారని ఆయన లబోదిబోమన్నారు. ఒక ఆఫీసర్ ఇలా "పనిలేదు.. జీతం తగ్గించండి.. లేదా వేరే చోటికి పంపండి" అని లెటర్ రాయడం ఇప్పుడు పరిపాలనా వర్గాల్లో గట్టి చర్చకు దారితీసింది.


ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396